ఆధ్యాత్మిక భావవ్యాప్తి కోసమే ధార్మిక సదస్సు

ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు - దేశం నలుమూలల నుండి 57 మంది పీఠాధిపతులు రాక

- ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులుభూమన కరుణాకరరెడ్డి

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: వేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో భక్తుల్లో ఆధ్యాత్మిక భావవ్యాప్తి కోసమే తిరుమల ఆస్థానమండపంలో ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు ధార్మిక సదస్సు నిర్వహిస్తామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ధార్మిక సదస్సు ఏర్పాట్లను బుధవారం ఉదయం ఛైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మరింతగా

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 1 ఫిబ్రవరి 2024 | 8పేజీలు

--- భారత్ బాగు కోసం ---

మరో లెనిన్‌రావాలి

సామ్రాజ్యవాదం అంతమొందించాలి: వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్

భారతదేశం బాగు కోసం మరో లెనిన్ రావాలని... పీడిత వర్గాలను దోపిడీ చేస్తున్న సామ్రాజ్యవాదం అంతమొందించాలని వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. రష్యా విప్లవ పితామహులు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అభ్యుదయ వేదిక, అఖిల భారత విద్యార్థి సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో బుధవారం సదస్సు నిర్వహించారు.

.... వివరాలు మెయిన్‌లో ....



జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో

ప్రగతి పథంలో నడిపిస్తాం: కలెక్టర్

------- తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ షా -------

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించ డం ఎంతో సంతో షంగా ఉందని, జిల్లాను అన్ని శాఖల సమన్వ యంతో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీషా అన్నారు.నేటి బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ చేరు కున్న లక్ష్మీ షాకి అర్చకులు వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలుకగా, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్ వెంట రాగా కలెక్టర్ ఛాంబర్ నందు లక్ష్మీ షా తిరుపతి జిల్లా కలెక్ట ర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఆర్డీఓలు, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు జిల్లా కలెక్టర్‌కు పుష్ప గుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.కలెక్టర్ మీడియాతో మాట్లాడు తూ తన తల్లిదండ్రుల ఆశీర్వా దంతో, తిరుపతి జిల్లాలో కలెక్టర్‌గా ప్రజలకు సేవలు అందించుటకు నాకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు, తిరుమల బాలాజీ కొలువైన తిరుపతి జిల్లాలో కలెక్టర్‌గా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. తిరు మల, తిరుపతికి ఎంతో చారిత్రక ప్రాము ఖ్యత, ప్రాశస్త్యం ఉన్నదని, జిల్లా ప్రగతి ఒక్కరితో సాధ్యం కాదని ఇది అన్ని శాఖల సమన్వ యంతో సాధ్యమని, జిల్లా యంత్రాంగాన్ని సమర్థవంతంగా ముం దుకు నడిపిస్తూ ప్రభుత్వ సం క్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి పేద ప్రజానీకానికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పనిచేయడం ఎంతో ఛాలెంజ్‌గా తీసుకొని ఎన్నికల కమిషన్ నిబంధనలు,

2లో

జిల్లాలో భారీగా తహశీల్దార్లు బదిలీ

విశాలాంధ్ర -చిత్తూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మూడు సంవత్సరాలు ఒకే జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తహశీల్దారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జోన్ నాలుగు పరిధిలో మొత్తం 226 మంది తాసిల్దారులను బదిలీ చేశారు. ఇందులో ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో మొత్తం 67 మంది తహశీల్దారులు ఉండగా ఇందులో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న 51 మందిని జోన్ నాలుగు పరిధిలోని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. జిల్లాలో 11 మంది త్వరలో రిటైర్ కావడం మరో ఐదు మంది కి మూడు సంవత్సరాలు పూర్తి కాకపోవడంతో వీరికి మినహాయింపు ఇచ్చారు . అలాగే చిత్తూరు డిఆర్ఓగా నంద్యాల కు చెందిన పెంచలయ్యను నియమించారు. చిత్తూరు డిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ ను ఉపాధి హామీ పథక సంచాలకులుగా నియమించారు.

రుయా హాస్పిటల్‌లో ఏ వన్ కాంట్రాక్ట్‌ను రద్దుచేయాలి

కార్మిక దోపిడీని అరికట్టాలి - రౌండ్ టేబుల్ సమావేశ తీర్మానం

విశాలాంధ్ర-తిరుపతి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రజాసం ఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని తిరుపతి బైరాగి పట్టెడ లో గంధమనేని శివయ్య భవన్లో నిర్వహించడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశం కు ఏఐటియుసి నగర అధ్యక్షులు కే .వై.రాజా అధ్యక్షత వహించగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్య దర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ- ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం సిపిఐ తిరుపతి నగర కార్యదర్శి విశ్వనాదంలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసం గించారు.వారు మాట్లాడు తూ రుయా హాస్పిటల్ లో ఏవన్ కాంట్రాక్టర్ చేస్తున్న కార్మిక దోపిడీ అరికట్టాలని ఏవన్ కాంట్రాక్టర్ ను వెంటనే రద్దు చేయాలని 225 మందిని కార్మికులను సరఫరా చేయాల్సిన కాంట్రాక్టర్ 90 మందితో పనులు చేయిస్తూ నూట ముప్పై ఐదు మంది కార్మికుల జీతాల ను మింగేస్తున్నారని బహిరం గంగానే అధికారులకు మేము లంచాలు ఇస్తున్నాం అంటూ చెబుతున్న అధికారులలో చలనం లేకపోవడం చాలా దుర్మా ర్గమైన విషయమని వారు అన్నారు.కార్మికుల వద్ద ఈఎస్ఐ పీఎఫ్ డబ్బులు కట్ చేస్తున్నా వారి ఖాతాలలో జమ చేయడం లేదని 16 వేల రూపాయల జీతాలు ఇవ్వాల్సి ఉంటే తొమ్మిది వేలు పదివేలు ఇస్తున్నారని రెండు మస్టర్ బుక్కులు మెయింటైన్ చేస్తున్నారని ఇన్ని అవకతవకలకు కాంట్రాక్టర్ పాల్పడుతున్న అధికారులు కనీసం చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారని అంటే కాంట్రాక్టర్ చెబుతున్నది నిజమని నమ్మాల్సి వస్తుంది అని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం చేసింది.ఏ వన్ కాంట్రాక్టు రద్దు కోసం దశలవారీ ఆందోళనలు చేపట్టా లని సంతకాల సేకరణ ప్రారం భించాలని జిల్లా కలెక్టర్ ను డిఎం గారిని కలవాలని కాంట్రా క్టు రద్దు చేసేదాకా కార్మిక దోపిడీ ఆగే దాకా కచ్చితంగా కార్మిక వర్గం కు అండగా

2లో

ప్రగతి పథంలో నడిపిస్తాం

(మొదటి పేజీ తరువాయి) ఆదేశాలమేరకు పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుతో పాటు తిరుపతి జిల్లాలో ప్రోటోకాల్ బాధ్యతలను కూడా సమర్థవంతంగా ప్రజా ప్రతినిధులు, టీటీడీ చైర్మన్, ఈఓ, ఎస్పీ తదితరులతో సమన్వయం చేసుకొని చేపడతామని తెలిపారు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా మరియు పాత్రికేయులు కళ్ళు మరియు చెవులుగా నిర్మాణాత్మక విమర్శ, ఫీడ్ బ్యాక్ తో సమ సమాజ నిర్మాణానికి తోడ్పడేలా ఉండాలని వారు కోరారు. అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ని కలెక్టర్ మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు.

ఆధ్యాత్మిక భావవ్యాప్తి కోసమే ధార్మిక సదస్సు

(మొదటి పేజీ తరువాయి) హైందవ ధర్మాన్ని, శ్రీవారి వైభవాన్ని వ్యాప్తి చేసేందుకు, మతాంతీకరణకు అడ్డుకట్ట వేసేందుకు, చిన్నవయసు నుండే పిల్లల్లో మానవతా విలువలను పెంచేందుకు టీటీడీ అనేక చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా ధార్మిక సదస్సు నిర్వహించి పీఠాధిపతులు, మఠాధిపతుల సూచనలు స్వీకరించి మరింతగా ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఇప్పటివరకు 57 మంది పీఠాధిపతులు సదస్సుకు విచ్చేసేందుకు సమ్మతి తెలియజేసినట్టు చెప్పారు.శ్రీవారి ఆలయం నుండి ఏ సందేశం వెళ్లినా భక్తులందరూ ఆమోదించి ఆచరిస్తారని చైర్మన్ తెలిపారు. 16 సంవత్సరాల క్రితం తాను చైర్మన్‌గా ఉన్నపుడు ధార్మిక సదస్సులు నిర్వహించామని చెప్పారు. ఇందులో పీఠాధితులు చేసిన సూచనల మేరకే దళితగోవిందం, కల్యాణమస్తు, గిరిజన గోవిందం, కైశికద్వాదశి లాంటి ధార్మిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని తెలియజేశారు.చైర్మన్ వెంట జెఈవో సదా భార్గవి, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, సివిఎస్వో డా.టి.రవి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, అశ్విని ఆసుపత్రి వైద్యాధికారి డా. కుసుమ కుమారి, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు, దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, విజివో నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఏ వన్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) నిలుస్తామని అన్నారు.నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శివ వీధి వర్తక వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ శివకుమార్ జిఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్ గుజిరీ సంఘం కార్యదర్శి అల్లా బకస్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు మహేంద్ర హమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి బాబు ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు నవీన్ నాయకులు ప్రసాద్ టాక్సీ యూనియన్ నగర కార్యదర్శి రైల్వే బాలా నగర నాయకురాలు ప్రమీల రుయా హాస్పిటల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బయ్యప్పగారిపల్లి పంచాయతీలో అమరనాథ్ రెడ్డి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పలమనేరు : మండలంలోని బయప్పగారి పల్లె పంచాయతీ పరిధిలోని ఊసర పెంట, కాలువపల్లి, మండిపేట, కోటూరు మరియు చెత్తపెంట గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించిన మాజీ మంత్రి ఎన్. అమర్నాథ రెడ్డి ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా అమరనాథ్ రెడ్డి సమక్షంలో పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మండిపేట కోటూరు గ్రామానికి చెందిన సంతోష్ నాయుడు, కొల్లా బాబు నాయుడు, ప్రకాష్ లతో పాటు హరిజనవాడకు చెందిన గుణశేఖర్, అన్బు, మహేష్, శివలింగం, మణి పాండు,రాజీవ్ గాంధీ, విజయ్, జయప్రకాష్,మది, చక్రవర్తి, చిదంబరం లతో పాటు వారి అనుచరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పాల్గొన్నారు.పలమనేరు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, మరియు ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు, వెంకటరత్నం, రామ్మూర్తి నాయుడు, బాలాజీ నాయుడు, మూర్తి నాయుడు, దామునాయుడు,గోపాల్ నాయుడు, జగన్నాథం మందడి, సుబ్రహ్మణ్యం మందడి,వెంకట మునిరెడ్డి, రజనీకాంత్, హరి,గిరి,వాసు, గుణలతోపాటు మాజీ ఎంపీపీ గీత, మహిళా అధ్యక్షురాలు శివకుమారి, జనసేన నాయకులు దిలీప్, నాగరాజు, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తుత్తి డీఎస్సీ వద్దు : ఎస్టీయూ

చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద ఎస్టీయు నిరసన

విశాలాంధ్ర –చిత్తూరు: ఇన్ని రోజులు మెగాడీఎస్సీ అని ఊదరగొట్టి, ఇప్పుడు కేవలం 6000 పోస్టులతో ,ఉత్తుత్తి డీఎస్సీ నిర్వహించాలనుకోవడం నిరుద్యోగులను దగా చేయడమేనని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్ టి యు) చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.ఆర్. మదన్ మోహన్ రెడ్డి , బోడే మోహన్ లు విమర్శించారు. బుధవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ, ఎస్ టీ యు ఆధ్వర్యంలో చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద మెరుపు ఆందోళన నిర్వహించారు. ఎస్ టీ యు కార్యకర్తలతో కలసి కొవ్వొత్తులు వెలిగించి, ప్లకార్డులు ప్రదర్శించి నినదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా 50000 పోస్టులకు డీఎస్సీ నిర్వహిస్తామని ఊదర కొట్టిన ప్రభుత్వం, కేవలం 6000 పోస్టులతో డీఎస్సీ నిర్వహిస్తామని ఉసూరు మనిపించడం సరికాదన్నారు. ఉపాధ్యాయ సంఘాలు దశాబ్దాల తరబడి పోరాటం చేసి రద్దు చేయించిన అప్రెంటిస్ విధానాన్ని మళ్లీ తెరపైకి తీసుకురావడం దుర్మార్గమని విమర్శించారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ పైన పునరాలోచన చేయకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు .వేతన సవరణ కమిటీ వేసి నెలలు గడుస్తున్నా ప్రయోజనం లేదని, కనీసం మధ్యంతర భృతిపై చర్చించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం,జిల్లా మాజీ అధ్యక్షులు దేవరాజులు రెడ్డి, నాయకులు చంద్రన్ ,రాధా కుమారి,కిషోర్ కుమార్ రెడ్డి, సురేష్, హరీష్, దేవిడ్, మణి ,గణేష్,కార్తిక్, రంగనాథ,శివ, మణిరెడ్డి, శ్రీనివాసులు,మధు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ తుడా చైర్మన్ ఎల్.బీ. ప్రభాకర్‌కి శ్రద్ధాంజలి ఘటించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : మాజీ తుడా చైర్మన్ ఎల్.బీ. ప్రభాకర్ చిత్రపటానికి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. బుధవారం పాకాలలో ఎల్.బీ. ప్రభాకర్ దశదిన కర్మక్రియలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మోహిత్ రెడ్డితో పాటు పలువురు పాకాల మండల నాయకులు హాజరై ఎల్.బీ. ప్రభాకర్ నాయుడు చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేర్ పట్టణం నందు గల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలమనేరు సమీప ప్రాంతంలో ఉన్న షికారి కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించడం జరిగినది . స్ట్రీట్ చిల్డ్రన్స్ డే సందర్భంగా గౌరవ హైకోర్టు మరియు జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఈ యొక్క సదస్సును నిర్వహించడం జరిగినది . న్యాయవాదులు సయ్యద్ మొహిద్దీన్ మరియు ఆరిఫ్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను కచ్చితంగా బడికి పంపాలని వారి యొక్క తల్లిదండ్రులకు సూచించారు. అలాగే చిన్నపిల్లలను పనికి గాని ,వ్యాపార నిమిత్తము గాని తీసుకొని వెళ్లకూడదని తెలిపారు. ఈ యొక్క సదస్సులో న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని దామలచెరువు హై స్కూల్ గేట్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. హై స్కూల్ గేటు సమీపంలో నివాసముంటున్న జ్యోతి ప్రసాద్ ఇంట్లో తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న జ్యోతి ప్రసాద్ అతని భార్య పార్వతి వారి సమీప బంధువు మహేష్ లకు గాయాలయ్యాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని వారు కేకలు పెట్టగా ఇరుగు పొరుగువారు నీళ్లు పోసి మంటలు ఆర్పారు. మంటల్లో గాయపడ్డ వారిని 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు .గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పాకాల ఎస్సై మహేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపికి ఓటెయ్యండి.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

---- పులివర్తి సుధా రెడ్డి ----

విశాలాంధ్ర - పాకాల : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం పాకాల మండలంలోని దామల చెరువులో రెండో రోజు పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడి అధోగతి పాలయిందన్నారు. దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రం మనదేనని దీనికి అంతటికి కారణం జగన్మోహన్ రెడ్డి అన్నారు . ఒక్క ఛాన్స్ అంటూ గత ఎన్నికలలో గెలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు అలాంటి పొరపాటు చేయకుండా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఫల్గుణ కుమార్ నాయకులు చలపతి, లతీఫ్, లక్ష్మీపతి నాయుడు, కోటీశ్వరనాయుడు ,చిన్నబ్బ నాయుడు, ప్రసాదరావు, బాబు నాయుడు, రావెళ్ల మోహన్, అబ్దుల్ ఘని ,ఎంపిటిసిలు చాముండేశ్వరి ,రాజ్యలక్ష్మి మాజీ ఎంపిటిసి గౌతమి, సావిత్రి మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

సామాజిక సేవ చేయడం నేరమా

విశాలాంధ్ర –చిత్తూరు: సొంత నిధులతో సామాజిక సేవ చేయడం నేరమా అని జి జే ఎమ్ ఫౌండేషన్ అధినేత గురుజాల జగన్మోహన్ ప్రశ్నించారు. బుధవారం చిత్తూరులో అయిన విలేకరులతో మాట్లాడుతూ నగరంలోనిక ట్టమంచి చెరువు వద్ద వాకర్స్ సౌకర్యార్థం తన సొంత నిధులతో బల్లలు ఏర్పాటు చేస్తుంటే నగరపాలక సంస్థ అధికారులు అడ్డుకోవడం దారుణం అన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం కట్టమంచి చెరువు వద్ద అనేకమంది నగరవాసులు వాకింగ్ చేస్తున్నారని వారి సౌకర్యార్థం బల్లలను ఏర్పాటు చేస్తే వాటిని నగరపాల సంస్థ అధికారులు ఉద్దేశపూర్వకంగా తొలగించడం శోచనీయమన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరగలేదని

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ జె.యం.ఫైనాన్సియల్ హోమ్‌లోన్స్ లిమిటెడ్ తిరుపతి బ్రాంచ్ వారి బ్రాంచ్ మేనేజర్ సూచనలమేరకు ఇచ్చిన బోగట్టా ప్రకారం తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం, ఓబులయ్యపల్లి గ్రామం, డోర్ నెం. 1-28-2లో కాపురముండు వి.మురళీ నాయుడు, తండ్రి వి.కేశవులు నాయుడుకి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్స్ నెం. 589/2009 వారి ఇంటి నుండి శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా స్థిరాస్తికి సంబంధించిన లింక్ డ్యాకుమెంట్స్ దారిపోయినవి. సదరు డాక్యుమెంట్స్ ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు డాక్యుమెంట్స్ ద్వారా వి.మురళీ నాయుడు ఈ క్రింది షెడ్యూలుపై నకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైననూ ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి సబ్‌డి., శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో చేరిన, శ్రీకాళహస్తి టౌన్, సర్వేనెం.227, పెద్ద మసీదు వీధిలో వార్డు నెం.1రు, పాత తలుపు నెం. 1-495రు, అసిస్మెంట్ నెం.442రు, కొత్త తలుపు నెం.1-1975రు, అసిస్మెంట్ నెం. 1011001695రు గల ఇళ్ళు స్థలము తూర్పు - పడమర : 22అ॥లు, ఉత్తరం-దక్షిణం: 43అ॥లు వెరసి 946 చ॥అ॥లు మార్చు : 105.11 చ॥గ॥లు, మార్చు : 87.87 చ॥మీ॥ గల స్థలములో కట్టియుండు ఇళ్ళు.

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్, తిరుపతి.

నారాయణవనం వైఎస్సార్సీపీ తోనే జనం

- సత్యవేడు సమన్వయకర్త మద్దిల గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి : సత్యవేడు నియోజకవర్గం, నారాయణవనం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి సమావేశానికి భారీ ఎత్తున ప్రజా ప్రతినిధులు అందరూ తరలివచ్చారు. స్థానిక మండల కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో వారి సమస్యలను తెలియజేసారు. కొండలచెరువు గ్రామంలో సబ్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని గురుమూర్తి తెలియజేసారు. నారాయణవనం మండలం పూల సాగు చేసేందుకు అనుకూలమైన ప్రదేశమని ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ (ఎఫ్.పి.ఓ) ఏర్పాటుపై అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిని కోరారు.అలాగే పవర్ లూమ్స్ వలన పవర్ బిల్ ఎక్కువగా వచ్చి సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్న చేనేత కార్మికుల సమస్యని ఇది వరకే వెంకటగిరి సామాజిక సాధికార యాత్ర సందర్బంగా తీర్మానం చేయడం జరిగిందని ఈ సమస్యపై మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలియజేసారుఅలాగే మిగిలిన సమస్యలని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులని గురుమూర్తి ఆదేశించారు. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజుల కాలంలో తన పదవిని అడ్డు పెట్టుకొని పైరవీలు చేసుకొన్న ఆదిమూలం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని పార్టీ గౌరవించి అతనికి సముచిత స్థానం కల్పించిన తర్వాత కూడా పార్టీ పెద్దలపై అవాకులు చవాకులు పేలుతున్నాడని ఇది ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. పచ్చపురుగు కాటుకు మందే లేదని చంద్రబాబు దృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకొన్న ఎవరూ బాగుపడ్డ దాఖలాలు లేవని ఈ విషయాన్నీ ఆదిమూలం త్వరలోనే తెలుసుకొంటాడని అన్నారు. అతనికి సత్యవేడు నియోజక వర్గ ప్రజలే బుద్ధి చెప్పేరోజు త్వరలోనే ఉందన్నారు. అతను పార్టీ మారినా కూడా అతనితో కలిసి పార్టీ మారేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితి నెలకొందని అన్నారు. పార్టీని నమ్మి పార్టీ వెంట నడిచే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సత్యవేడు నియోజకవర్గ ప్రజలు ఉన్నారని మరో సారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో నారాయణవనం ఎంపిపి దివాకర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సొరకాయలు, జేసిఎస్ కన్వీనర్ కోనేటి బాబు, వైస్ ఎంపీపీ శివశంకర్, కో అప్షన్ సభ్యుడు మణిరెడ్డి, డీసీసీబి డైరెక్టర్ ఉరప్ప, కైలాసకోన ఆలయ కనిటీ చైర్మన్ సుబ్రమణ్యం, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పీఆర్ డీఈ మధుసూదన్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ ప్రమీల, అన్ని శాఖల మండల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పేదలను సంపన్నులుగా చేయాలనేదే తెదేపా ధ్యేయం

: పులివర్తినాని తనయుడు వినీల్

విశాలాంధ్ర -రామచంద్రాపురం: పేదలను ఆర్థిక సంపన్నులుగా చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని చంద్రగిరి నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్ అన్నారు. బుధవారం మండలంలోని కట్టక్రింద వెంకటాపురం పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా పులివర్తి వినీల్ కి జనసేన, టీడీపి నాయకులు, కార్యకర్తలుఘనంగా స్వాగతం పలికి గజమాల వేసి ఘనంగా సత్కరించి సాదరంగా గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ క్రమంలోనే కె.కె.వి పురం పంచాయతీలోని పెద్దినాయుడుకండ్రిగ, తొట్టికాడ ఇండ్లు, శెట్టివారిపల్లి, కె.కె.వి పురం గ్రామాలలో పర్యటించారు అడుగడుగునా ప్రజలు పులివర్తి వినీల్ కి బ్రహ్మరథం పడుతూ మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు . తొట్టికాడ ఇండ్ల వద్ద ఓ రైతుతో కాడి ఎద్దుల పట్టుకుని కొద్దిసేపు పొలం దున్నారు అనంతరం రైతుతో ముచ్చటించారు. వినీల్ ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు సేకరిస్తూ... భరోసా కల్పిస్తూ... ముందుకు వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు మాజీ పార్టీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, మండల నాయకులు రావిళ్ళ గిరిబాబు, కె మధుసూదన్ రెడ్డి, చేకూరి వెంకటప్రసాద్ ,సాయి ప్రతాప్ రెడ్డి,ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి,కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, రాఘవేంద్ర నాయుడు,వసంత నాయుడు, కొల్లంగుంట ముని రామిరెడ్డి, జయచంద్రనాయుడు, చెరుకూరి రవి, బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని గుడిసిబండ పంచాయతీ పరిధిలో నక్క బండ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన 1536 టిడుకో ఇండ్లను బుధవారం రోజున మున్సిపల్ చైర్మన్ హలీం భాష కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు తమ ఇండ్లను కేటాయిస్తూ అప్పగించడం జరిగింది లబ్ధిదారులంతా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ పేదలందరికీ సొంతింటి కల సహకారం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు అంతేగాక పుంగనూరు పట్టణ మండల పరిధిలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆరువేల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్లడం జరిగిందన్నారు ప్రజల పక్షాన పనిచేస్తున్న వైఎస్సార్ పార్టీ ప్రభుత్వానికి రాబోయే 2024 ఎన్నికల్లో లబ్ధిదారులంతా అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు కొండవీటి నాగేంద్ర లలిత కుమారి కౌన్సిలర్లు ఎండి అమ్ము జేఏసీ నరసింహులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం, సంబరాలకు సంసిద్ధం: పల్లినేని

విశాలాంధ్ర - చంద్రగిరి: రానున్న సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం దుంధుభి మోగించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం, చంద్రగిరి కోటపై పులివర్తి నాని టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా సంబరాలకు సిద్ధం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు పల్లెనేని సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. రాక్షస పాలన నుండి ఎప్పుడెప్పుడు విముక్తి పొందుతామా అంటూ ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎన్నికలు రావటమే తరువాయి ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని గద్దించి ఇంటికి పంపించడం ఖాయమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అమలుకు వీలుకాని హామీలను నెరవేర్చకుండా 99% హామీలు నెరవేర్చినట్లు తమ సొంత పత్రికలో డప్పు వాయించుకుంటున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తొందరలో గుణపాఠం చెప్పనున్నారని, ఎల్లవేళలా ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని జగన్ వై నాట్ 175 అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే దశలవారీగా మద్యపానాన్ని నిషేధిస్తానని అలా చేయని పక్షంలో మరోసారి ఎన్నికలకు ప్రజల ముందుకు వెళ్ళనని వాగ్దానం ఇచ్చి మద్యపాన నిషేధాన్ని నీరు గార్చారు. జాబ్ క్యాలెండర్ అన్నారు జాబు లేదు క్యాలెండర్ లేదు, విద్యావ్యవస్థను నిర్వీరం చేశారు, రాష్ట్రంలో పై చదువులు చదివిన యువత ఉద్యోగ అవకాశాలు లేక కొంతమంది పక్క రాష్ట్రాలకు వెళుతుండగా మరి కొంతమంది స్థానికంగా గంజాయి కి బానిసలై, నాసిరకం (జగన్ బ్రాండ్) మద్యం తాగి విధ్వంసం సృష్టిస్తున్నారు. రెండో తరగతి పాఠ్యాంశాలను 9వ తరగతి విద్యార్థి చదవకపోవడం బాధాకరం. ఇలాగేనా విద్యావ్యవస్థ లో మార్పుని దుయ్యబట్టారు. ఉద్యోగస్తుల సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించి చేతులెత్తేశారు ప్రత్యేక హెూదా ఊసే లేదు. పోలవరం సంగతి చెప్పనక్కర్లేదు. రాష్ట్రానికి మూడు రాజధానులు అన్నారు ఒక రాజధానికే దిక్కు లేదు మన రాజధాని ఫలానా అని చెప్పుకునే పరిస్థితి లేము. నిత్యావసర ధరలు మొదలుకొని అన్ని ధరలను పెంచేసి ప్రజల నుండి ముక్కు పిండి నూరు రూపాయలు వసూలు చేస్తే వారికి తాయిలాల రూపంలో పది రూపాయలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వ్యవస్థతో పాటు అన్ని రంగాలను భ్రష్టు పట్టించారు, ఏ ఒక్క రంగం ప్రజలు కూడా సంతోషంగా ఉన్నామని చెప్పలేకపోతున్నారు. నవరత్నాలు రాలిపోయాయన్నారు. ఉద్యోగస్తులు పింఛన్ దారులకు సకాలంలో జీతాలు అందడం లేదు. రాష్ట్రంలో ప్రత్యేకించి గ్రామాల రహదారులు నరకాన్ని చూపిస్తున్నాయి. భూకబ్జాలు మైనింగ్ మాఫియాలు ఎర్రచందనం దోపిడీ విచ్చలవిడి గంజాయి అమ్మకాలు తప్ప రాష్ట్రం పురోభివృద్ధి వైపు సాగటం లేదని ఆరోపించారు. జగన్ పాలనలో మహిళలు కు రక్షణలేదన్నారు. నా ఎస్సీ నా ఎస్టి నా బీసీ నా మైనారిటీలు అంటూనే ఎస్సీ సామాజిక వర్గంపై నిరంతరం దాడులు కొనసాగిస్తూ అణగ తొక్కుతున్నట్లు తెలిపారు. ఇదేనా ఆ పార్టీ సామాజిక వర్గం అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. వారి అధినాయకుడు వైయస్ జగన్ తరహాలోనే స్థానిక శాసనసభ్యులు అవినీతి సొమ్ముతో ప్రజలకు తాయిలాలు అందించి ఈసారి తమ కుమారుడుని ఎలాగైనా గెలిపించుకోవాలని చూస్తున్నారని ప్రజలు అప్రమత్తమంగా వ్యవహరించి ఆయన వ్యూహాలను తిప్పుకొట్టాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి ప్రతిపక్ష నాయకులు ను, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి హింసిస్తూ పబ్బం గడుపుకుంటున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించకపోవడం విచారకరమన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాక్షస జగన్ పాలనలో అన్ని సమస్యలే. పరిపాలనాధక్షత కలిగి రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి వైపు పరుగులెత్తించే నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడి ముందుకెళుతుందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం యువత కోసం మనమంతా కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేస్తూ చంద్రగిరిలో పులివర్తి నాని శాసనసభ్యులుగా ఎన్నుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ని యంత్రణ మండలి (ఎ.పి.ఇ.ఆర్.సి.) 2024-2024 సంవత్సరమునకు గాను జనవరి 29, 30, 31 వతేదీలలో నిర్వహించబ డుతున్న వీడియో సమావేశంలో కార్వేటినగరం నుండి పలువురు వినియోగదారులు 29-1-2024 న పుత్తూరు డివిజన్ కార్యాలయం లో పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సయ్యద్ పర్వేజ్ తమ అభిప్రాయం తెలు పుతూ " గత నాలుగు సంవత్సరములు గా కరెంట్ చా ర్జీలు పెంచ లేదని చెప్పడం అసమంజసం అంటూ ఎఫ్. పి. పి. సి. ఎ. (2021-12), ఎఫ్. పి. పి. సి. ఎ (2023-11), ట్రూఅప్ చార్జీల పేరిట రకరకాల పేర్లతో కరెంట్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపి ంచారు. కేవలం 4 నాలుగు యూనిట్లు వినియో గించగా బిల్లు 434-00 నాలుగు వందల ముప్పది నా లుగు రూపాయలు రావడాన్ని వారి దృష్టికి తేవడం జ రిగింది. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కొరకు కృషి చేయా లని, తక్కువ విద్యుత్ వాడకంతో వినియోగింప దగిన ఎల్. ఇ. డి బల్బులు, ఫాన్లు, ఇతర ఉపకరణాలు కరె ంట్ ఆఫీసులలో కౌంటర్ పెట్టి విక్రయించాలని సూచి ంచారు. కరోనా కారణంగా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ వీడియో కాన్ఫరెన్స్ రూపంలో జరగగా ఇ ప్పుడు కరోనా ఇబ్బందులు లేవు కనుక బహిరంగ ప్ర జాభిప్రాయ సేకరణ బహిరంగముగా జరిపితే విని యోగదారులు విరివిగా పాల్గొని స్వేచ్ఛగా తమ సూచనలు, అభిప్రాయములు తెలుపగలరని వెల్లడిం చారు. తారాసింగ్, తమీజుద్దీన్, లక్ష్మణ రాజు, కేశవ రాజు, సంపత్, కిషోర్ కుమార్ తదితరవినియో గదారులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల మునిసుబ్రహ్మణ్యం అన్నారు.మండల కేంద్రంలోని నీర్పాకోట గ్రామంలోని ప్రాథమి పాఠశాల,బి ఎన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని బుధవారం రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవుల మునిసుబ్ర హ్మణ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యా ర్థులకు అందించాలన్నారు. పౌష్టికాహార పదార్థాలతో పాటుగా వంటకాలను రుచికరంగా వండాలని సూచిం చారు. మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు అభినందించారు. పాఠశాల ఆవరణ తో పాటుగా భోజనం కూడా బాగుందన్నారు. విద్యార్థుల సామ ర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు పదో తరగతి ఫలితాలు పై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రధానో పాధ్యాయుడు కే రమణయ్య ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టండి

మిట్టపాళెంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర- చంద్రగిరి: "ప్రతి పల్లెలో పర్యటిస్తూ కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల అక్కడి జనం ఆత్మీయతను చాటుకొన్నారు. గడప గడపలో హారతులు పట్టి స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని మాట ఇచ్చారు."చంద్రగిరి మండలం మిట్టపాళెం పంచాయతీ పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాలను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించి గజ మాలతో సత్కరించారు. గడప గడపలో ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును అక్కడి జనం గుర్తు చేసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మిట్టపాళెం గ్రామం నుంచే మండల పరిషత్ అధ్యక్షులుగా హేమేంద్ర కుమార్ రెడ్డి బాధ్యత నిర్వహిస్తుండటంతో స్థానిక సమస్యలు సత్వరం పరిష్కారం చేయాలని తన వెంట వచ్చిన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, పలువురు మండల స్థాయి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

హెల్పింగ్ హాండ్స్‌చే చెంచులక్ష్మీ కాలనీ ప్రజలకు ఉచిత బజార్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ హాండ్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్ర మాల్లో భాగంగా బుధవారం శ్రీకాళహస్తిలోని చెంచులక్ష్మి కాలనీ నందు ఉన్న పేదలకు ఉచిత బజార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ పేదలకు వారికి కావలసిన వస్తువులను హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ భాష ఆధ్వర్యంలో గరికపాటి రమేష్, సంస్థ సభ్యులు అనేక రకాల వస్తువులను చెంచులక్ష్మి కాలనీ కాలనీవాసులకు అందజేశారు .ఈ సందర్భంగా మునీర్ భాష, గరికపాటి రమేష్ మాట్లాడుతూ సేవే లక్ష్యంగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ గత నెలలుగా ప్రత్యేక ప్రతిభా వంతులకు, పేదలకు ప్రతినెలా నిత్యవసర సరు కులు అందజేస్తూ, వారికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని చెప్పారు. అదేవి ధంగా ఉచిత బజార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, నిత్య జీవితంలో ప్రజలు వాడుకునే వస్తువు లను వారికి ఉచితంగా అందజేస్తున్నామని, ఇక రానున్న రోజుల్లో మరింత సేవలను విస్తృతం చేసి అనేకమందికి ప్రత్యేక ప్రతిభావంతులకు వారి జీవనోపాధి కావాల్సిన చిన్నపాటి దుకాణా లు ఏర్పాటు చేస్తామని, వాటిని ప్రత్యేక ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని, వారి జీవనానికి కావాల్సిన సంపాదన సంపాదించుకొని, జీవనం సాగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హాండ్స్ సభ్యులు కొట్టేసాయి, ఢిల్లీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వాగేడులో దళితులు సాగు చేస్తున్న భూములకు సర్వేచేసి హద్దులు చూపించాలి

----- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ -----

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మండలం, వాగేడు రెవిన్యూ సర్వే నంబర్ 1,2ల లో సుమారు 98 ఎకరాల ప్రభుత్వ భూమి గత 30 సంవత్సరాల పైచిలుకు కాలముగా దళితులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి హద్దులు చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వాగువేడు సచివాలయం వద్ద దళితులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి హద్దులు చూపించాలని ఆందోళన చేపట్టారు. ఆందోళనలో భాగంగా ముఖ్య అతిథులుగా శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ దళితులు గత 30 సంవత్సరాలుగా పంటలు పెట్టుకొని సాగు చేస్తున్నటువంటి భూములకు ఈనాటికీ ప్రభుత్వ అధికారులు మంజూరు చేయడంలో పూర్తిగా మయ్యారన్నారు తినడానికి తిండి లేక వ్యవసాయ కూలి పై ఆధారపడి జీవిస్తున్నారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా దళితుల పరిస్థితి మరి దారుణంగా మారిందని, ఇప్పటికీ కూలిగానే మగ్గిపోతున్నారని మండిపడ్డారు. కోనేరు రంగారావు సిఫార్సు మేరకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమిని ఇవ్వాలని సిఫార్సు చేసినా సిఫార్సులన్నీ బుట్ట దాఖలయ్యాయన్నారు. దళితులు అధికారులు చుట్టూ, కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా ప్రదర్శనలు చేసినా సంబంధిత అధికారులు నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దారు దళితుల గోడును పట్టించుకోవాలని కోరారు. లేని పక్షంలో వాగేడు దళితవాడ 56 కుటుంబాల వారిని సమీకరించి ఉధృత పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వాగేడు ఇన్‌ఛార్జి సర్వేరు వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, బాలసుబ్రమణ్యం, రాధమ్, గురునాథం, లత, గోవిందయ్యతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు ఆదేశించిన ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి సమావేశానికి భారీ ఎత్తున ప్రజా ప్రతినిధులు అందరూ తరలివచ్చారు. స్థానిక మండల కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో వారి సమస్యలను తెలియజేసారు. కొండలచెరువు గ్రామంలో సబ్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని గురు మూర్తి తెలియజేసారు నారాయణవనం మండలం పూల సాగు చేసేం దుకు అనుకూలమైన ప్రదేశమని ఆ దిశగా రైతులను ప్రోత్సహిం చాలని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ (ఎఫ్.పి.ఓ) ఏర్పాటుపై అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిని కోరారు. అలాగే పవర్ లూమ్స్ వలన పవర్ బిల్ ఎక్కువగా వచ్చి సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్న చేనేత కార్మికుల సమస్యని ఇది వరకే వెంకటగిరి సామాజిక సాధికార యాత్ర సందర్భంగా తీర్మానం చేయడం జరిగిందని ఈ సమస్యపై మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలియజేసారు అలాగే మిగిలిన సమస్యలని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులని గురుమూర్తి ఆదేశించారు. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజుల కాలంలో తన పదవిని అడ్డు పెట్టుకొని పైరవీలు చేసుకొన్న ఆదిమూలం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని పార్టీ గౌరవించి అతనికి సముచిత స్థానం కల్పించిన తర్వాత కూడా పార్టీ పెద్దలపై అవాకులు చవాకులు పేలుతున్నాడని ఇది ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. పచ్చపురుగు కాటుకు మందే లేదని చంద్రబాబు దృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకొన్న ఎవరూ బాగుపడ్డ దాఖలాలు లేవని ఈ విషయాన్నీ ఆదిమూలం త్వరలోనే తెలుసుకొంటాడని అన్నారు. అతనికి సత్యవేడు నియోజకవర్గ ప్రజలే బుద్ధి చెప్పేరోజు త్వరలోనే ఉందన్నారు. అతను పార్టీ మారినా కూడా అతనితో కలిసి పార్టీ మారేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితి నెలకొందన్నారు. పార్టీని నమ్మి పార్టీ వెంట నడిచే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సత్యవేడు నియోజకవర్గ ప్రజలు ఉన్నారని మరో సారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణవనం ఎంపిపి దివాకర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సొరకాయలు, జేసిఎస్ కన్వీనర్ కోనేటి బాబు, వైస్ ఎంపీపీ శివశంకర్ కో అప్షన్ సభ్యుడు మణిరెడ్డి, డీసీసీబి డైరెక్టర్ ఊరప్ప, కైలాసకోన ఆలయ కనిటీ చైర్మన్ సుబ్రమణ్యం ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పీఆర్ డీఈ మధుసూదన్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ ప్రమీల ఎస్సై పరమేశ్వర్ నాయక్ అన్ని శాఖల మండల అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ పదవికి రాజీనామా

విశాలాంధ్ర–చౌడేపల్లి : మండలంలోని దుర్గస ముద్రం గ్రామ పంచా యతీ 7 వ వార్డు మెంబర్ పదవికి బుటకపల్లి కి చెందిన కె.ప్రభాకర్ రెడ్డి రాజీనామ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వలన తన పదవికి రాజినామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజినామ పత్రాన్ని మండల అభివృద్ధి అధికారికి వ్యక్తిగతంగా సమర్పించడం జరిగింది.

వేగనిరోదకాలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర–చౌడేపల్లి : పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ గేటు దగ్గర రోడ్డు పైన వేగనిరోదకాలు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుచున్నారు.హైస్కూల్ వీధిలో ఎక్కువ రద్దీగా ఉండటం వలన ఆటోలు,ద్విచక్రవాహనాలు అతివేగంతో వెళ్తుంటారు.కావున ఇదివరకు పాఠశాల వదిలే సమయం లో విద్యార్థులు ఇబ్బందులు పడుచున్నారు.అలాగే మండలం లో ప్రతి పాఠశాల పరిసర ప్రాంతాలలో ఇరువైపులా వేగనిరోదకాలు ఏర్పాటు చేయాలని వారు తెలియజేశారు.గత రెండు రోజుల క్రితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద తృటిలో తప్పిన పెను ప్రమాదం.వేగ నిరోదకాలు ఏర్పాటు చేయడం వలన వాహనాలు వేగం తగ్గుతుంది కాబట్టి ప్రమాదాలు అరికట్టవచ్చును.అలాగే స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు తెలియజేశారు.

శ్రీ మహాలక్ష్మి యాగంలో పాల్గొనండి

విశాలాంధ్ర – తిరుపతి : ప్రెస్ క్లబ్ : స్థానిక తుమ్మలగుంట మైదానం నందు ఫిబ్రవరి 12 నుండి 16వ తేదీ వరకు శ్రీ శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి ఆశీర్వాదముతో, శ్రీ మహాలక్ష్మి యాగాన్ని రథసప్తమి సందర్భంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం వెల్లడించారు వీరు మాట్లాడుతూ యోగములో పాల్గొనదల్చి నవారు ఆన్లైన్ ద్వారా రుసుము చెల్లించి టికెట్ పొంది పాల్గొనాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో విజయ్ శర్మ జానకి రామ్, ఆంజనేయ శాస్త్రి , వెంకటాద్రి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ ఈవో రామారావుకు పితృవియోగం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి కేవిస్ రామారావుకు పితృవియోగం జరిగింది. రామారావు తండ్రి డాక్టర్ కె.సత్యనారాయణ (91) వయసు పైబడ టంతో పాటు అనారోగ్యం కారణంగా బుధవారం శివైక్యం చెందారు. ఆయన అంతిమయాత్ర గురువారం ఉదయం 9గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ నుంచి ప్రారంభం అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా రామారావు తండ్రి మృతి పట్ల పలువురు సంతాపం తెలియచేశారు. డాక్టర్ సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు.

కష్టపడి చదివితే విద్య మన సొంతం

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

ఉపాధ్యాయులు రామయ్య పదవీ విరమణ సభలో ఎంఈఓ : బాబ్జి

విశాలాంధ్ర – పాకాల : విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే చదువు దానంతట అదే వస్తుందని మండల విద్యాశాఖ అధికారి బాబ్జి విద్యార్థులకు తెలిపారు. బుధవారం మండలంలోని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు రామయ్య పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సుమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి మండల విద్యాశాఖ అధికారులు బాబ్జి , లింగయ్యలు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. పదవీ విరమణ చెందిన రామయ్యను ఉపాధ్యాయులతో కలిసి విద్యాశాఖాధికారులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాబ్జి మాట్లాడుతూ ఇష్టపడి చదివితే విద్యలో బాగా రాణించవచ్చుననడానికి గణిత ఉపాధ్యాయులు రామయ్య నిదర్శనం అన్నారు. మారుమూల ప్రాంతంలో జన్మించిన ఆయన ఎన్నో కష్టాలను, ఆటుపోట్లని ఎదుర్కొని బాగా చదువుకున్నారన్నారు. ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని ఎందరో విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని, ఉపాధ్యాయ వృత్తి తో పాటు అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొని సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత గోవిందయ్య ,108 జిల్లా ప్లేట్ మేనేజర్ రమేష్ బాబు, మొగరాల సర్పంచ్ మధుసూదన్ నాయుడు, ఉపాధ్యాయులు రామమూర్తి, ఆంజనేయులు, నాగరాజ, విశ్రాంత ఎస్సై రామయ్య, మొగరాల, పాకాల పులిచెర్ల పుంగనూరు ల నుండి అధిక సంఖ్యలో అధ్యాపక ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు సదుం వైద్యశాలకు తరలింపు...

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం లోని దేవల కుప్పం వద్ద ఉన్న యానాది వాడకు చెందిన గొర్రెల కాపరులు తమ గొర్రెలను మేత కోసం మంగళ వారం అడవికి తీసుకెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఇంటికి చేరుకున్నాక కొన్ని గొర్రెలు కనిపించలేదు. ఈ క్రమంలో గొర్రెలను వెతకడానికి ముగ్గురు గ్రామస్తులు గంగాధరం, సిద్దప్ప, ఈశ్వరయ్యలు కలిసి అడవి మార్గంలో వెళ్లారు. వెళుతున్న దారిలో కొందరు అడవి జంతువుల కోసం విద్యుత్ వైర్లు లాగారు. ఇది గమనించని గొర్రెల కాపరులు చీకటిలో విద్యుత్ ఘాతానికి గురయ్యారు. గంగాధర (20) సంఘటన స్థలంలో మృతి చెందాడు. గంగాధర కి మూడు నెలల క్రితం ఇతనికి వివాహమైనది. అలాగే అతనిని కాపాడే ప్రయత్నంలో సిద్ధప్ప (30) తీవ్ర గాయాలతో పడిపోయాడు. ఇతనిని సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మరో బాలుడు ఈశ్వరయ్య విద్యుత్ ఘాతం నుంచి తప్పించుకుని బయటపడ్డాడు. గ్రామానికి చెరుకున్న ఈశ్వరయ్య వివరాలను వారి కుటుంబ సభ్యులకి తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహంతో పాటు గాయాల పాలైన సిద్ధప్పను మొదట పెద్ద ఉప్పర పల్లి వైద్య వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సిద్ధప్పను సదుం వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలానికి సోమల ఎస్సై వెంకటనరసింహులు చేరుకుని విచారణ చేపట్టారు.

బియ్యపు మధుసూదనరెడ్డికి మరో అవకాశం ఇవ్వండి

- శ్రీవాణి రెడ్డి

విశాలాంధ్ర–తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో బియ్యపు మధుసూదనరెడ్డి తరపున ఆయన సతీమణి శ్రీవాణిరెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.ఇందులో భాగంగా ఆమె మొదట పెద్దకన్నలి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సింగమాల వీరభద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. తన భర్తను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆమె స్వామి వారిని వేడుకున్నారు. అక్కడ నుంచి ఆమె పొయ్య పంచాయతీ పరిధిలోని కొమ్మనగుంట, గాబుచేను, గురుకులపాళెం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. శ్రీవాణిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. వైసీపీ హయాంలో తన భర్త బియ్యపు మధుసూదనరెడ్డి చేసిన అభివృద్ధిని... ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. నవరత్నాలు అందాలంటే మరోసారి వైసీపీని గెలిపించాలని శ్రీవాణిరెడ్డి కోరారు. వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉన్నం వాసుదేవనా యుడు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఆయన చేసిన అభివృద్ధి పనులే బియ్యపు మధును గెలిపిస్తాయన్నారు. అందుకు తమ గ్రామంలో జరిగిన అభివృద్ధే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి రాజగోపురమునకు కుంబాభిషేకం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం స్కంద పుష్కరిణి కుమారగిరి వద్ద వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయమునకు సంప్రోక్షణ, రాజగోపురమునకు కుంభాభిషేకం గురువారం ఉదయం 10 55 నుండి 11 59 లోపల కుంభాభిషేకం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం కృష్ణా నాయక్, ఆలయ చైర్మన్ కే కేశవరెడ్డి తెలియజేశారు. ఈనెల 30వ తేదీ నుండి వేద పండితుల వారికే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం కలెక్టర్ నారాయణస్వామి పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా సాయంకాలం తిరుమల తిరుపతి దేవస్థానం వారికి హరికథ కలక్షేపం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల చే హోమాలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో నిండిపోయింది. ఎటు చూసినా విద్యుత్ దీపాలు ఉండటంతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఉద్యోగ మేళాలో 19మంది ఎంపిక

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం జేకేసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగమేళాలో 19మంది ఎంపికయ్యారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత నియామకపత్రాలు అందజేశారు. జేకేసీ విజ్ఞప్తి మేరకు చెన్నైకు చెందిన కాల్ మ్యాన్ సర్వీసెస్ వారు టెలికాలర్ ఉద్యోగం కొరకు... అక్సోరా రీసోర్స్ సర్వీసెస్ వారు ట్రైనీ కెమిస్ట్ కొరకు ఈ జాబ్ మేళా నిర్వహించారు. ఈరెండింటికి సంబంధించి 23మంది అభ్యర్థులు హాజరు కాగా ఇందులో 19మందిని ఎంపిక చేసుకుని నియామక పత్రా లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేకేసీ కో–ఆర్డినేటరు గంగారాం, ఎఫ్ టీసీ వి.గిరిజమ్మ, కంపెనీ ప్రతినిధులు పార్థసారథి, రవితేజ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో ఆదాయపు పన్ను పరిమితి పెంచాలి

పలమనేరు ఏపీఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు

విశాలాంధ్ర – పలమనేరు : కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న భారత పార్లమెంట్ నందు ప్రవేశపెట్టనున్న 2024–మధ్యంతర బడ్జెట్లో ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్ను పరిమితులను సవరించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశం స్థిరమైన ఆర్థికాభివృద్ధి గణాంకాలు సాధిస్తున్న నేపథ్యంలో అసాధారణంగా పెరిగిన పన్ను చెల్లింపు దారుల సంఖ్య మరియు పన్ను రాబడులను దృష్టిలో పెట్టుకొని, పెరిగిన ధరలతో మారిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రస్తుతమున్న సెక్షన్–16 ప్రామాణిక తగ్గింపు 50 వేల నుండి ఒక లక్షకు పెంచాలని, సెక్షన్ 80సి కింద పొదుపు మినహాయింపులను ప్రస్తుతమున్న ఒకటిన్నర లక్ష నుండి రెండున్నర లక్షలకు పెంచాలని, పన్ను విధించే నికర ఆదాయం కనిష్ఠ స్లాబ్ రెండున్నర లక్షల నుండి మూడున్నర లక్షలకు పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఇప్పుడు అమలవుతున్న పాత, క్రొత్త పన్ను విధానాల వల్ల పన్ను చెల్లింపు దారులకు ఏర్పడిన సంక్లిష్టతల నేపథ్యంలో, ఈ విధానాన్ని పూర్తిగా సమీక్షించి ఏకైక సమగ్ర పన్ను విధానాన్ని తీసుకొని రావాలని డిమాండ్ చేశారు.

పెద్దిరెడ్డిని విమర్శించడం మానుకో

వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంఎస్ మణి

విశాలాంధ్ర- తిరుపతి : సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించడం మానుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంఎస్ మణి తెలియజేశారు. బుధవారం ఎంఆర్ పల్లి లోని ఆయన కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ కార్యకర్తగా ఎమ్మెల్యే స్థాయికు అయ్యావు అంటే అది చిత్తూరు జిల్లా పెద్దాయన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు తోనే ఆ స్థాయికి ఎదిగావు అనేది నువ్వు మర్చిపోవద్దని గుర్తు చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇప్పిచ్చిన మాట వాస్తవం కాదని వివరించారు. చంద్రబాబు నాయుడుతో కలుసుకొని తల్లి పాలు తాగి తల్లి రొమ్మును గుద్దినట్లు నువ్వు పెద్దాయన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నీ స్థాయి ఏమిటో నువ్వు మర్చిపోవద్దని, అన్ని సర్వేల్లో నియోజకవర్గంలో జనం వ్యతిరేకిస్తున్నారని తెలిసి నువ్వు ఓటమి పాలో అవుతావని తెలిసి కూడా ఆదిమూలం నిన్ను వదులుకోలేక నీకు తిరుపతి ఎంపీ. టికెట్ ఇచ్చి ఎలాగైనా గెలిపించుకోవాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చూస్తే, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇప్పిస్తే విమర్శించడం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు నీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం పలువురు నాయకులు ఎమ్మెల్యే , ఆదిమూలం విమర్శించడం మానుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి బీసీ సెల్ స్టేట్ జాయింట్.సెక్రెటరీ బొమ్మగుంట రవి, వైఎస్ఆర్సిపి స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ బాబు, వైఎస్ఆర్ సిపి నాయకులు ఎం. కృష్ణమూర్తి, ఎస్, జమున, ఎం .గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీలు చట్టం పై

అవగాహన కలిగివుండాలి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలకు తప్పక చట్టం పై అవగాహనా కలిగివుండాలి శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబి రాణి తెలిపారు. 12 వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలకు తప్పక చట్టం పై అవగాహనా కలిగివుండాలని చెప్పారు. అలాగే బెయిల్ గురించి, ఉచిత న్యాయం, న్యాయ చట్టం, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే పరిసరప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. మీకు ఏ సమస్యవున్న ఒక అర్జీ రూపంలో ఇచ్చినచో మీ సమస్య పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని ఖైదీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, కోర్ట్ సిబ్బంది, సబ్ జైలు సిబంది పాల్గొన్నారు.

మీ ఆశీర్వాదం కోసం.. ఇంటింటికి మీ బొజ్జల

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ప్రజల ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు బొజ్జల రిషితారెడ్డి తెలిపారు. బుధవారం శ్రీకాళహస్తి మండలం, కాపుగున్నేరి, చెర్లోపల్లి గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి కాపుగున్నేరి, చెర్లోపల్లి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ బత్తిరెడ్డి,యూనిట్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, చెంచయ్య నాయుడు, ఈశ్వర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, పాపి రెడ్డి,కాపుగున్నేరి నాయకులు నాగార్జున రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మణి, కోదండ రామయ్య, గోపినాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వంశీ,చెర్లోపల్లి నాయకులు వెంకటేశ్వర్లు, ప్రజాపతి, శ్రీనివాసులు, విజయ్ కుమార్, రమేష్ నాయుడు, మధు నాయుడు, గురుస్వామి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివయ్య సేవలో సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జనరల్ రైల్వే అరోమాసింగ్ ఠాకూర్ స్వామి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు. దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేసిన సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్.ఇన్స్పెక్టర్ జనరల్ రైల్వే అరోమాసింగ్ ఠాకూర్ కు దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేసి, తదుపరి దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, దేవస్థాన సిబ్బంది చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, మరియు వేద పండితులు అర్థగిరి, ఆంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

డీటీ లక్ష్మీపతి సేవలు అభినంద నీయం

విశాలాంధ్ర – కార్వేటినగరం: డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీపతి సేవలు అభినందనీయమని తహసీల్దార్లు రవికుమార్, అమరేంద్రబాబులు అన్నారు. బుధవారం పుత్తూరులోని ఏఐఎండీ పంక్షన్హాల్లో నిర్వహించిన డీటీ లక్ష్మీపతి పదవీవిరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పాల్గొన్న తహసీల్దార్ లు మాట్లాడుతూ రెవిన్యూ శాఖ సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిశారని వారన్నారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారంలో డీటీ లక్ష్మీపతి తనదైన శైలిలో విధులు నిర్వహించి రైతులకు సేవలు అందించారని పేర్కొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ లక్ష్మీపతి సేవలను కొనియాడారు. ఈ క్రమంలో భాగంగా పదవీవిరమణ పొందుతున్న లక్ష్మీపతి దంపతులను అధికారులు, రెవిన్యూ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు శాలువలు కప్పి, గజమాలలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీడీ చిన్నరెడ్డప్ప, ఎంపీడీవో మోహన్ మురళీ, ఎంఈఓలు విజయకుమార్, మనోజ్కుమార్. మండల కో–ఆప్షన్ మెంబర్ ప్రభాకర్రెడ్డి, సర్పంచ్ ధనంజయవర్మ, మండల సర్వేయర్ సురేష్, విలేజీ సర్వేయర్లు. పలువురు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి విశేషంగా కృషి

- యశ్వంత్ చౌదరి

విశాలాంధ్ర - చంద్రగిరి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నా వంతు విశేషంగా కృషి చేస్తానని తిరుపతి జిల్లా యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా నూతనంగా నియమించబడ్డ రేజర్ల యశ్వంత్ చౌదరి తెలిపారు. వైయస్సార్ సిపి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో యశ్వంత్ చౌదరిని తిరుపతి జిల్లా యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలపరుస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు ఎన్నికల్లో తమ పార్టీ విజయానికి తన మద్దతుదారులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. తమ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో లబ్ధి పొందని ఇల్లు లేదని లబ్ధి పొందిన ప్రతి ఒక్క కుటుంబం వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద పై అభిమానంతో రాబోవు ఎన్నికల్లో తమ ఆదరణ చూపనున్నట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో జరిగే సాధారణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారం చేపట్టి ముఖ్యమంత్రి కావటం తథ్యమని జోష్యం చెప్పారు. అలాగే ప్రజాభిమానం చూరగొంటున్న స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తనకు ఈ పదవి రావటానికి కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులకు మరియు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి నా శక్తి వంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : స్థానిక తారకరామా స్టేడియం నందు ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి పోటీలు ప్రారంభమ యాయి ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా అధికారి క్రీడా అధికారి సయ్యద్ సాహెబ్ గౌరవాధ్యక్షుడుగా తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ కార్యదర్శి శ్రీధర్ విచ్చేశారు ఈ సందర్భ ంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినఈ ఆడదాం ఆంధ్ర ఎంతగా నో క్రీడాభివృద్ధికి తోడ్పడుతుందని ఈ పోటీల ద్వారా అనేకమంది గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని ఆకాంక్షించారు ఈ సందర్భంగా తిరుపతి జిల్లాకి చెందిన ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారు ఎన్ సుజన్ మరియు వి కార్తీక్ లను సన్మానించారు. డి ఎస్ డి ఓ సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ కోకో, వాలీబాల్ ,క్రికెట్ , కబడ్డీ షటిల్ బ్యాడ్మింటన్ జట్లకి సంబంధించిన బాలురు మరియు బాలికల జట్లు తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గం జట్లు పాల్గొంటారని ఈరోజు రేపు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన చెట్లు విశాఖపట్నం నందు జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని అన్నారు ఈ కార్యక్రమంలో సాబ్ కోచ్ మాలిని గోపి హిందూజా ప్రేమ్ వినోద్ ఆది ఫిజికల్ డైరెక్టర్లు పి ప్రభాకర్ రావు పి బాబు టి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు:వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి నియమితులయ్యారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీపీ సుశీల్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సు మేరకు పార్టీ హైక మాండ్ వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగ కమిటీ నియామకాన్ని మంగళవారం విడుదల చేసింది.ఈ నేపథ్యంలో సత్యవేడు మండలం ఇరుగుళం గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డిని జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.కాగా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్య దర్శిగా నియమితులైన శ్రీధర్ రెడ్డి గత కొంతకాలంగా వైఎస్ఆర్సిపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.దీన్ని గుర్తించిన పార్టీ హైకమాండ్ జిల్లా యువజన విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డిని నియమించారు. శ్రీధర్ రెడ్డి నియామకం పట్ల పలువురు వైకాపా నేతలు హర్షం వ్యక్తం చేశారు.

దారి వదిలారు స్పీడ్ బ్రేకర్లు మరిచారు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక కొర్లగుంట, మారుతి నగర్ జంక్షన్ లో గతంలో వాడుకలో ఉన్న డివైడర్ మధ్యలో రోడ్డు ను తిరిగి వాడుకలోకి తెచ్చారు.దీంతో ప్రాంతవాసులంతా ఒకింత సంతోష పడుతున్నారు.ఇది నాణేనికి ఒకవైపు అయితే మరోవైపు ,ప్రమాదాల అంచున ప్రయాణిస్తున్నామని ప్రజలు తెలిసి కూడా అవసరాలు గుణ ంగా వెళుతున్నారు.గతంలో ఈ మార్గం వలన చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని మూసివేశారు.నేడు శ్రీనివాస సేతు వాడుకలో ఉండడంతో కొంతవరకు ఈ కొర్లగుంట తిరుమల బైపాస్ జంక్షన్ లో ట్రాఫిక్ రద్దీ తగ్గింది.అందుకేనేమో చాలా కాలం తర్వాత ఈ కొర్లగు ంట రోడ్డును తిరిగి ప్రజల సౌకర్యార్థం అధికారులు పునర్ ప్రారం భించారు.దీనివలన ఈ జంక్షన్ లో ప్రయాణించే వారు త్వరగా వారి గమ్యానికి చేరుకుంటున్నారు.ఏ ప్రమాదం జరగకుండా ఉండటానికి సురక్షిత రాకపోకలకు,ఈ రోడ్డు కు ఇరువైపులా .స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తే ఈ జంక్షన్ కు ఒక విధంగా పూర్తి భద్రత ఉంటుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

నేడు జడ్పీ స్టాండింగ్ సమావేశాలు

విశాలాంధ్ర -చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలను గురువారం మధ్యాహ్నం నిర్వహించ నున్నట్లు జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇదివరకే ఒకటి ,ఏడు స్థాయి సంఘ సమావేశాలను నిర్వహించగా గురువారం మిగిలిన రెండు, మూడు నాలుగు ,ఐదు, ఆరు స్టాండింగ్ సమావేశాలను ఆయా సంఘాల అధ్యక్షులు ఆధ్వర్యంలో కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశాలకు హాజరయ్యే అధికారులు విధిగా సమగ్ర సమాచారంతో హాజరుకావాలని తెలిపారు.

ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను..ఆశీర్వదించండి

విశాలాంధ్ర - తిరుపతి : మీతరపున వారధిగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను..ఆశీర్వదించండి.. ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి స్థానిక 3వ వార్డ్ పోస్టల్ కాలనీలో అంబేద్కర్ లా కాలేజీలో స్థానికులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది.యువత రాజకీయాల్లో ఉంటేనే మార్పు అనేది వస్తుంది, అందుకే మీతరపున వారధిగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను.యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు, ఇందులో భాగంగా డిప్యూటీ మేయర్ అయిన రెండున్నర సంవత్సరాల్లోనే తిరుపతిని ఎంత అభివృద్ధి చేశానో మీరే కళ్లారా చూస్తున్నారు. ఒకప్పటి తిరుపతి నగరానికి, ఇప్పటి నగరానికి ఎంత మార్పు వచ్చిందో గమనిస్తున్నారు.అలాగే స్థానిక యువత వలస వెళ్లకుండా ఇక్కడే ఉపాధి పొందేలా ఐటీ కంపెనీలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాను.ఇలాంటి మంచి పనులు ఇలాగే కొనసాగాలంటే మీరు నాకు అండగా నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను, కులాల పరిధి దాటి అభివృద్ధిని చూసి ఓటేయాలని విన్నవిస్తున్నాను.

నిరుపేదల ఆకలి తీరుస్తున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజకవర్గ గుడిపాల మండలం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఈరోజు 190వ రోజు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో బెంగళూరు వాస్తవ్యులు శివగంగా బిల్డర్స్ యజమాని లంకపల్లి రవి నాయుడు వారిచే భోజనం వితరణ నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న నాయకులు చిట్టి యాదవ్, కార్యదర్శి కిట్టు, రమేష్ రెడ్డి, కుమార్ రవి శంకర్ చౌదరి మధుసూదన్ నాయుడు, సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచి రవి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో తుపాకీ కాల్పులు కలకలం

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో బుధవారం రాత్రి తుపాకి కాల్పులు కలకలం సృష్టించాయి. చిత్తూరు వన్ టౌన్ సిఐ విశ్వనాథ్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు నగరానికి చెందిన మాజీ సైనికుడు మల్లికార్జున్ బుధవారం రాత్రి నగర శివారులోని బార్ కి వెళ్లి మద్యం సేవించాడు. అనంతరం ఇంటికి వెళ్లే క్రమంలో మల్లికార్జున వద్ద ఉన్న తుపాకీ దమ్మీదనే కొందరు హేళన చేయడంతో ఒక రౌండ్ భూమిలోకి కాల్పులు జరిపాడు. ఒకసారి గా కాల్పు ల శబ్దంతో స్థానికంగా ఉన్నవారు హడలిపోయారు. అనంతరం మల్లికార్జున్ తాపీగా స్కూటర్లో పారిపోయాడు. ఈ విషయంగా బార్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు మల్లికార్జున అదుపులోకి తీసుకుని విచారించారు . తాను 2001 లో మిలటరీలో రిటైర్ అయ్యారని అప్పుడే తుపాకి లైసెన్స్ తీసుకొని తుపాను కొనుగోలు చేసినట్లు పోలీసులకు తెలిపారు . అయితే పోలీసులు మల్లికార్జును అదుపులోకి తీసుకుని తుపాకి తోపాటు 9 తూటాలను స్వాధీనం చేసుకొని సమగ్రంగా విచారిస్తున్నట్లు సిఐ తెలిపారు.

వెలుగు అధికారుల డుమ్మా - ధర్నాలో సిబ్బంది

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని వెలుగు సమైక్య కార్యాలయం అధికారులు విధులకు డుమ్మా కొట్టారు. వెలుగు సిబ్బంది సమస్య లపై ధర్నాలో పాల్గొనడంతో బుధవారం కార్యాలయం పనిచేసే సిబ్బంది హాజరు కాలేదు.వెలుగు ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. గత సోమవారం నుండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొన్నారు. వెలుగు సిబ్బంది సమస్యలు పరిష్కారం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం అధికారంలోకి వచ్చి నాలుగన్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు తమను సమస్యలపై పోరాడుకు వెలుగు సమైక్య సిబ్బంది. ధర్నాలో నిరసనలు తెలియజేస్తున్నారు. దీంతో వెలుగు కార్యాలయం లో సిబ్బంది లేకపోవడంతో పొదుపు సంఘాల మహిళలు నిరాశతో తిరిగి వెళుచున్నారు. పొదువు సంఘాల అవసరాల నిమిత్తం సిబ్బంది కార్యాలయం కు వస్తే ఎలాంటి సమాచారం అందించేవారు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

టిడిపికి జైకొట్టడం హేయమైన చర్య

సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలంను గతంలో ఆదరించి అక్కున చేర్చుకున్న వైఎస్ఆర్సిపి పార్టీని వీడి ప్రస్తుతం టిడిపికి జైకొట్టడం హేయమైన చర్యని స్థానిక వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి అభివర్ణించారు.రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై లేనిపోని ఆరోపణ చేస్తూ బురద చల్లుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టు వైఎస్ఆర్సిపి నేతల ప్రత్యారో పణలు, నిరసనగలం మిన్నంటుతున్నాయి.ఇందులో భాగంగానే బుధవారం సత్యవేడు పట్టణం డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద పలువురు వైఎస్ఆర్సిపి నేతలు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కోనేటి ఆదమూలంకు ఇదే టిడిపి టికెట్ ఇవ్వకపోతే వైఎస్ఆర్సిపి పార్టీ అక్కున చేర్చుకొని సముచిత స్థానం కల్పించిందన్నారు.2011లో సత్యవేడు సమన్వయకర్తగా కొనసాగిన ఆదిమూలంకు ఇక్కడ నేతలు కార్యకర్తలు సంపూర్ణ సహకారం అందించి ఆయన అడుగుజాడల్లో నడిచామన్నారు.ఈ నేపథ్యంలోనే 2019లో కోనేటి ఆదిమూలంను 45 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకున్నామన్నారు.ఎంపీగా పోటీ చేయాలని కోనేటి ఆదిమూలంకు పార్టీ సూచించడం ఒక విధంగా రాజకీయ పదోన్నతి వచ్చినట్లు అయిందన్నారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపణ గుప్పిస్తూ సైకిల్ ఎక్కడానికి సిద్ధం కావడం వైఎస్ఆర్ సీపీకి ద్రోహం చేయడమే అన్నారు.ఇప్పటికైనా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు .తనయుడు సుమన్ కుమార్ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యక ర్తలు,నేతలు పట్ల వ్యవహరించిన తీరుతో మన స్థాపన చెందిన బాధితులు కూడా ఇప్పుడిప్పుడే ఒక్కొక్క రుగా బయటికి వచ్చి మీడియా ముందు వారి గళాన్ని విప్పడం ఇందుకు తార్కాణం అన్నారు.అంతకు మునుపు వైకాపా నేతలు దిష్టిబొమ్మ లను దగ్ధం చేసి ఎవ్వరే కోనేటి ఆదిమూలం ఆరోపణలకు దీటుగా ప్రతిస్పందించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి,బెల్ట్ రమేష్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంశీ రెడ్డి, మాస్టర్ స్కూల్లో కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు మునివేలు,ఎంపీ రవి,ఎంపీటీసీ సరవన,సర్పంచ్ శేఖర్ ,వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీధర్ రెడ్డి,రాబర్ట్,సెంథిల్ కుమార్,ఢిల్లీ బాబు యాదవ్, కనకరాజ్,ఆరూరు శేఖర్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో విడత ఆసరా పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి : ఎర్రావారిపాలెం మండలంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రూ.16.25 కోట్లు నిధుల చెక్కును తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్వయం సహాయక సంఘ సభ్యులకు అందచేశారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన హామీ మేరకు మహిళా సంఘ సభ్యులకు వైఎస్సార్ ఆసరా పథకం అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నారన్నారు. ఆసరా నిధులతో మహిళల్లో ఆర్థిక భరోసా కల్పించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్త కర్మక్రియలలో పాల్గొన్న పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల :పాకాల మండలం ఇరంగారిపల్లి పంచాయతీ పాలినేనివారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సొంపల్లి నవీన్ కర్మక్రియలలో చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పులివర్తి నాని పాల్గొన్నారు. కర్మ క్రియల సందర్భంగా నవీన్ నివాసానికి వెళ్లి సొంపల్లి నవీన్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి , జనసేన నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ టీటీడీ ఈవో

విశాలాంధ్ర - తిరుపతి :టీటీడీ ఆధ్వర్యంలో ప్రతినెలా జరిగే డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు 0877-2263261 అనే నెంబరు కు సంప్రదించవచ్చును.

తుడా మాజీ ఛైర్మన్ ఎల్.బి .ప్రభాకర్

కర్మ క్రియల్లో పాల్గొన్న పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : తుడా మాజీ ఛైర్మన్ ఎల్.బి ప్రభాకర్ కర్మ క్రియల్లో చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని పాల్గొన్నారు. బుధవారం ఎల్.బి.ప్రభాకర్ కర్మ క్రియల సందర్భంగా స్థానిక పట్టణంలోని కమతం పల్లెలో ఆయన నివాసానికి వెళ్లి ఎల్. బి . ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

విశాలాంధ్ర- సత్యవేడు:సమగ్ర సస్య రక్షణ, యాజమాన్య పద్ధతులతోనే వరి, వేరుశెనగ సాగులో అధిక దిగుబడులు పొందవచ్చని తిరుపతి రైతు వనరుల కేంద్రం ఏడిఏ లక్ష్మీదేవి రైతులకు తెలిపారు. మండలంలోని మధనంబేడు రైతు భరోసా కేంద్రంలో బుధవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఏ డిఏ లక్ష్మీదేవి మాట్లాడుతూ వరి వేరుశనగ రైతులు సకాలంలో వ్యవసాయ పనులు చేసుకోవడానికి కూలీల సమస్య అధిగమించటానికి ఆధునిక పనిముట్లతో సేద్యం చేసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించుకో వచ్చన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు వరి గిట్టుబాటు ధర ఉన్నా కూడా ఆశించిన దిగుబడులు రాలేదని విన్నవించుకున్నారు. దీనికి ఆమె సమాధానమిస్తూ పంట వెన్ను దశలో తుఫాను రావటం వలన అలాగే తెల్ల చీడ వలన దిగుబడులు తగ్గాయని తెలిపారు.అనంతరం గ్రామానికి చెందిన రైతు దిలీప్ సాగు చేస్తున్న వేరుశనగ పంటను పరిశీలించారు. వేరుశనగలు ఈ సమయంలో ఆశించే లద్దె పురుగు, తిక్కాకు మచ్చ తెగుళ్ళకు వ్యవసాయ అధికారుల సలహాలతో, తగిన మోతాదులో మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏవోలు మురళి,శ్రీనివాస్, వీహెచ్ఏ మురళి పలువురు రైతులు పాల్గొన్నారు.

జయహెూ బిసి సభ విజయవంతం

-ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా -చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

విశాలాంధ్ర - తిరుపతి : యర్రావారిపాలెం చిన్నగొట్టిగళ్ళు మండలాలు జయహెూ బి సి సభ కు ఊహించని జనం అంతు చిక్కని అభిమానం పరవళ్ళు తొక్కిన ఉత్సాహంతో కేరింతలు కొట్టే యువతతో జయహెూ బిసి సభ విజయవంతమైందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చిన్నగొట్టికల్లు, యర్రావారిపాళెం మండల బిసి నేతలతో బుధవారం నిర్వహించిన జయహెూ బిసి కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివర్తి నాని, జనసేన ఇన్చార్జి దేవర మనోహర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ జయహెూ బిసి సభకు అధికార పార్టీ నేతలు అడ్డంకులు సృష్టించినా ఊహించని జనం రావడం చూస్తుంటే లక్ష ఓట్లు మెజారిటీ రావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించాలని సూచించారు. బిసిల కోసం 13 కార్పోరేషన్ ఏర్పాటు చేసి 50 నుంచి 150 కోట్లు నిధులు మంజూరు చేసింది టీడీపీనేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం 50 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. బిసిలకు లోన్లు పనిముట్లు టీడీపీలోనే వచ్చేవని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే పథకాలు మంజూరు అయ్యేవని అన్నారు. గతంలో టీడీపీకి చెందిన ఎన్ఆర్ఐ అబ్దుల్ ఆలీ భాకరాపేటలో పరిశ్రమ స్థాపిస్తే ... వైసీపీ ప్రభుత్వం కాంపౌండ్ వాల్ తొలగించారని చెప్పారు. ఆయనకు బలవంతంగా వైసీపీ కండువా కప్పారని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని 6 మండలాలు అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్న ఆయన తలకోన కు డబుల్ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గల్లా అరుణ కుమారి తలకోన సిద్దేశ్వర ఆలయం అభివృద్ధికి కృషి చేసిందని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పారు. గెలిచిన మొదటి 5 ఏళ్ల లో ప్రభుత్వం అధికారంలో లేదన్న ఎమ్మెల్యే రెండవ సారి జగన్ ఒక్క అవకాశం నినాదంతో గెలిచి నియోజకవర్గ ప్రజలకు కనుమరుగయ్యారని చెప్పారు. ఎమ్మెల్యే తెలంగాణలో కనిపిస్తూ, ఆస్తులు కూడగట్టుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో డికేటి భూములు రెగ్యులరైజ్ చేసే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. అలాగే అధికారంలోకి వచ్చిన నెలలో ఉపాధి హామీ పనులు ప్రతి రైతుకు వచ్చేలా చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి భాకరాపేట నుంచి ఎర్ర వారి పాలెం వరకు 30 అడుగులు రెండు మండలాలకు అనుసంధానంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చంద్రగిరి నియోజకవర్గ ఆరు మండలాలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పులివర్తి నాని తెలిపారు. జయహెూ బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తెలుగుదేశం జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు అభినందనీయం

ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఎన్ వి ఎస్ సుబ్బరాజు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ జనరల్ మేనేజర్లుగా పదవీ విరమణ చేసిన సి. శారద, పి. నాగరాజుల సేవలు అభినందనీయమని ఆ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్ - హెచ్ ఆర్ డి) ఎన్.వి.ఎస్. సుబ్బరాజు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో వారు నియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఉద్యోగ ప్రయాణంలో పదవీ విరమణ అనేది తప్పనిసరని, ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయం తర్వాత పదవీ విరమణ చేయాల్సిందేనని అన్నారు. వారు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. జీఎం హెూదాలో పదవీ విరమణ పొందిన సి. శారద, పి నాగరాజులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ డీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వరకు మార్, వై లక్ష్మీ నరసయ్య, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మ జ్ఞాని, వి. సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఏ. రాధా జయశ్రీ,, ఓఎస్ డి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, జానకిరామ్, ఆదిశేషయ్య, పద్మ, శోభా వాలెంటీనా, సురేంద్ర, మురళి, వెంకటసుబ్బయ్య, సురేంద్ర రావు, గోపాల్ కృష్ణ, శ్రీకాంత్, తిరుపతి సర్కిల్ ఎస్ఇ ఎం. కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం ఆవుల పల్లె పంచాయతీ దేవల కుప్పం గ్రామానికి సమీపంలోని యానాదివాడకు చెందిన గంగాధర్ మృతి. యానాద కుటుంబానికి చెందిన గొర్రెల కాపరి విద్యుత్తు తీగలకు గురై చనిపోవడం జరిగిందని అతని కుటుంబానికి 25 లక్షలు చెల్లించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు మేపుకుంటున్న యానాది కుటుంబం గొర్రెలు తప్పిపోవడంతో వెతకడానికి ముగ్గురు వ్యక్తులు వెళితే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రైతులు అడవిపందుల నుండి సంరక్షణ కోసం తీసిన విద్యుత్తు తీగలకు తగిలి గంగాధర్ మృతి చెందడం దురదృష్టకరమని అతని కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత మంత్రి నియోజకవర్గంలో జరిగిన సంఘటనపై మంత్రి వెంటనే స్పందించి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యుత్ అధికారులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ సంస్థ నుంచి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అన్నారు లేనిపక్షంలో బాధితులని ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు

విశాలాంధ్ర - తిరుపతి : బుధవారం రోజున స్థానిక నగరపాలక ప్రాథమిక పాఠశాల, సింగాలగుంట ప్రధానోపాధ్యాయులు పసల దొరసామయ్య పదవి విరమణ చెందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి. శేఖర్ హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడుగా 40 సంవత్సరములు సుదీర్ఘకాలం పనిచేసి ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి నేడు పదవి విరమణ చెందుతున్న పసల దొర స్వామి సేవలు అమోఘం అన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ గౌరవ ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేసి ఆయనతో శభాష్ అనిపించుకున్న వ్యక్తి పసల దొరసామయ్య అన్నారు. అదేవిధంగా కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి పశ్చిమ రాయలసీమ మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది అటువంటి వృత్తికి వన్నెతెచ్చిన ఆదర్శ ఉపాధ్యాయుడు పసల దొరసామయ్య అని అభివర్ణించారు. అదేవిధంగా సింగాలగుంట 38వ డివిజన్ కార్పొరేటర్ పి .నరేంద్రనాథ్ మాట్లాడుతూ ఏడు మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో నేడు 180 మంది విద్యార్థుల వరకు పాఠశాలలో చదవడం చాలా గొప్ప విషయం అన్నారు .సింగాలగుంట పాఠశాలను సింగారంగా తయారు చేసి విద్యార్థులకు అవసరమైన విద్యా సమాచారాన్ని పాఠశాల గోడలపైనే ఏర్పాటుచేసి పాఠశాలను ఎంతో సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు సొంతం చేసుకున్న వ్యక్తి పసల దొరసామయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ ఎంఈఓ లు బాలాజీ ,భాస్కర్ నాయక్, నారాయణ వనం ఎంఈఓ ప్రభాకర్ రాజు, రేణిగుంట ఎంఈఓ రంగనాథయ్య ,చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధారాణి ,ఎస్ టి యు నాయకులు గాజుల నాగేశ్వరరావు ,ధనుంజయ నాయుడు, మునికృష్ణ నాయుడు,హరి ప్రసాద్ రెడ్డి, మురళీకృష్ణ, రమేష్ నాయక్, జగన్నాథం, తిరుపతి కార్పొరేషన్ అధికారులు చిట్టిబాబు, రవి, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, విశ్వనాథం,పాఠశాల ఉపాధ్యాయులు ప్రమీల ,రమాదేవి, సౌందర్య, కుష్బూ, లయన్స్ క్లబ్బు మాజీ అధ్యక్షులు రాజారెడ్డి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీ వాసుల బాగుగోలుపై ఆరా తీసిన చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పల్లెల్లో తిరుగుతూ ప్రజల బాగోగులు తెలుసుకుని తన బిడ్డ మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించేందుకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపలో ఆత్మీయ పలుకరింపు కార్యక్రమంకు అపూర్వ స్వాగతం లభిస్తోంది. తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీలో గడప గడపకు వెళ్లి తన బిడ్డను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ఆమె అక్కడి మహిళలకు నమస్కరిస్తూ గడపగడపకు వెళ్లారు.స్థానికులతో మమేకమై జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ వారి యోగక్షేమాల గురించి అడగి తెలుసుకున్నారు. గాంధీపురం సర్పంచ్ లక్ష్మీ శివ, పార్టీ అధ్యక్షుడు గురవారెడ్డి, ఎంపీటీసీ జయకర్, మాజీ సర్పంచ్ లక్ష్మీ సెల్వంలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్రలో

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి : నగర మేయర్

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్రంలో గల యువత క్రీడా స్ఫూర్తి ని ప్రతిభ ను రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల ద్వారా వెలికి తీస్తున్నదని చిత్తూరు నగర మేయర్ అముద పేర్కొన్నారు.బుధవారం చిత్తూరులోని మెసానికల్ గ్రౌండ్ నందు జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నగర మేయర్ అముద, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ప్రారంభించారు ఈ సందర్భంగా మేయర్ అముద మాట్లాడుతూ ప్రజల మానసిక ఉల్లాసాన్ని, శారీర ఆరోగ్యాన్నిమెరుగు పరచడంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అన్ని వేళలా రాష్ట్ర ప్రజల మేలు కోరే ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టి లో పెట్టుకుని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహి స్తున్నారని తెలిపారు. యువత తమ శారీరక దృఢత్వాన్ని, పెంపొం దించుటకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకొనుటకు ఆడుదాం ఆంధ్ర ఒక మంచి వేదిక అని తెలిపారు.జేసి పి.శ్రీనివాసులు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించిందని, ఇందులో భాగంగా గ్రామవార్డు సచివాలయ, మండల, నియోజకవర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించు కున్న క్రీడా పోటీలు జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో క్రీడాకారులు సరియైన వేదిక లేకపోవడంతో వారి క్రీడా ప్రతిభను చాటుకోలేని పరిస్థితి ఉండేదని,ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడాకారులకు చక్కని వేదిక ఏర్పాటు చేశారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆడుదాం ఆంధ్ర లో గల క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బాడ్మింటన్ వంటి 5 క్రీడలలో జిల్లా స్థాయి ఆటల పోటీలకు చేరుకున్న క్రీడాకారులకు చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాల్సిన బాధ్యత ఉందన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడలలో మొదటి బహుమతిగా రూ.60 వేలు, రెండవ బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహు మతిగా రూ.10 వేలు అందించడం జరుగుతు ందని, బాడ్మింటన్ క్రీడలలో మొదటి బహుమతిగా రూ.35వేలు, రెండవ బహుమతిగా రూ.20 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులకు భోజనం, త్రాగు నీరు వసతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి నగర కమిషనర్ అరుణ, చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, డిఎస్డిఓబాలాజీ, డి ఎల్ డి ఓ రవి కుమార్, నియోజ కవర్గనోడల్అధికారులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ : డిఆర్ఓ

విశాలాంధ్ర- చిత్తూరు: ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని డిఆర్ఓ ఎన్. రాజశేఖర్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ ఛాంబర్లో రాజకీయ పార్టీలతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఎన్. రాజ శేఖర్ మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసా గుతుందని, ఫారం 6, 7, 8 ఫారంలకు సంబంధించి సకాలంలో పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ కార్యాలయాల వద్ద, పోలింగ్ స్టేషన్ ల వద్ద మొబైలు వాహనాల ద్వారా ఈ వి ఎం లు, వి వి ప్యాట్ పై అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. పోలింగ్ స్టేషన్ ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పై పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగిం దన్నారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, సిపిఎం జిల్లా సెక్రెటరీ వి.గంగరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ వి.సురేంద్ర కుమార్, వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. ఉదయ్ కుమార్,బహుజన సమాజ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సమాచార శాఖలో

విజయసింహా రెడ్డి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - తిరుపతి : సమాచార శాఖలో విజయసింహా రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య తదితర సమాచార శాఖ అధికారులు పేర్కొన్నారు. తిరుపతి డి పి ఆర్ ఓ గా పనిచేస్తున్న విజయసింహారెడ్డి.బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి డిఐపిఆర్ఓ బాలకొండయ్య మాట్లాడుతూ.నేటితో పదవీ విరమణ చేసిన డిపిఆర్ఓ విజయసింహారెడ్డిని స్ఫూర్తిని తీసుకొని సమాచార శాఖ అధికారులు, సిబ్బంది పని చేయాలని పేర్కొన్నారు. సుమారు 33 సంవత్సరాలు సమాచార శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన విజయసింహారెడ్డి సమర్థవంతంగా తన విధులను నిర్వర్తించి ఉన్నతాధికారుల మన్ననలను పొందడం జరిగిందన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి లాంటి జిల్లా కేంద్రంలో ప్రతిరోజు వివిఐపి, వీఐపీల పర్యటనలు, జిల్లా కలెక్టర్ వారి రోజువారి కార్యక్రమాలను అటు మీడియాతో సమన్వయం చేసుకొని విస్తృత ప్రచారం నిర్వహించే వారన్నారు. ఏ బాధ్యతలు అప్పగించినను వాటిని సమర్థవంతంగా నిర్వర్తించే వారని కొనియాడారు. సమాచార శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్లు చంగల్ రెడ్డి, జయలక్ష్మి లు మాట్లాడుతూ.33 ఏళ్ల సర్వీస్ కాలంలో విజయసింహారెడ్డి ప్రతి అధికారి మన్ననల్ని పొందడంతో పాటు సిబ్బంది అందరితో ఎంతో సమన్వయంగా కలిసిపోయి పనిచేసే వారని, ఉన్నత అధికారుల ఆదేశాలను ఎన్నడూ గౌరవించే వారని, ఏ పని అప్పగించినా వాటిని సమర్థంగా నిర్వహించేవారు అని పేర్కొ న్నారు. డిపిఆర్ఓలు పురుషోత్తం, వెంకటరమణ మాట్లాడుతూ... నేటితో పదవీ విరమణ చేస్తున్న విజయసింహా రెడ్డితో తమకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందని శాఖా పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా విజయసింహారెడ్డి యొక్క వ్యక్తిత్వం, స్నేహభావం తో మెలిగే వారమని, సమాచార శాఖలో ఎన్నో రాష్ట్రస్థాయి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో విజయసింహా రెడ్డి పాత్ర ఉండేదని, కీలకమైన విధులను బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించే వారని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాచార శాఖ పిఆర్వోలు, డివిజనల్ పిఆర్వోలు విజయ సింహ రెడ్డి సేవలను కొనియాడారు. చివరగా కార్యక్రమంలో పదవి విరమణ చేసిన విజయ సింహ రెడ్డి మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది అందరి సహకారంతో తాను సమాచార శాఖలో 33 ఏళ్లుగా సంతృప్తికరంగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ఉన్నతాధికారులు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారు విజయ సింహ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ఓ మస్తాన్, ఈశ్వరమ్మ, సుబ్బరామయ్య, రిటైర్డ్ ఏపీఎస్ లు సుబ్రహ్మణ్యం కుమార్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాచార శాఖ అధికారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ పరిపాలన భవనంలో విసి తనిఖీ

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరీక్షలు,అకడమిక్ విభాగాలను ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి ఆకస్మికంగా ఈ రోజు 11 గంటల ప్రాంతంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొందరు ఉద్యోగులు అప్పటకీ విధుల్లోకి రాకపో వడం గుర్తించారు. హాజరు పట్టికను పరిశీలించి విధులకు రాని వారికి గైర్హాజరు నమోదు చేశారు. సంబంధిత విభాగ అధికారులకు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. నిబంధనలు పాటించని ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు సహకరిస్తూ, స్నేహభావంతో త్వరితగతిన పనులు చేయాలని,అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.

స్విమ్స్ పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీలో బయోటెక్నాలజీ విభాగం నందు పరిశోధనలు నిర్వహించిన విద్యార్థిని కొడవల శిరీషకి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ పరిశోధక విద్యార్థిని కొడవల శిరీష కి అల్లైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం క్రింద బయోటెక్నాలజీ నందు (ఇన్ విట్రో జనరేషన్ ఆఫ్ కెరటినోసైట్స్ ఫ్రమ్ హ్యూమన్ హెమటోపోయిటిక్ స్టెమ్ సెల్స్) అనే అంశముపై పరిశోధనను నిర్వహించారు.స్విమ్స్ బయోటెక్నాలజీ విభాగం చీఫ్ గైడ్ ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా.పి.వి.జి.కె.శర్మ పర్యవేక్షణలో కొడవల శిరీష సమర్పించిన ఈ గ్రంథాన్ని యూనివర్సిటి బోర్డ్ ఆఫ్ ఎగ్జామి నేషన్ వారు పరిశీలించి పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ డా.వనజాక్షమ్మ అధికారంగా ప్రకటించారు.ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థిని కొడవల శిరీష ని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ , డీన్ డా.అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్.ఎం.ఓ. డా.కోటిరెడ్డి మరి యువివిధవిభాగాధిపతులు,సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, అభినందనలు తెలియచేసారు.

అలరించిన ప్రజానాట్యమండలి గేయాలు

విశాలాంధ్ర - తిరుపతి : లెనిన్ శత వర్ధంతి సందర్భంగా తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియం హాల్లో సామ్రాజ్య వాదం - లెనినిజం ప్రాసంగికత అనే అంశంపై జరిగిన సెమినార్ ప్రారంభానికి ముందు పాటలు పాడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, జిల్లా కార్యదర్శి జింక నాగరాజు, సహాయ కార్యదర్శి డప్పు సూరి. సెమినార్ ను ఉద్దేశించి మాట్లాడుతున్న వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి హరినాథ్ రెడ్డి, వేదిక మీద అభ్యుదయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె వి రమణ , జిల్లా కార్య దర్శి ఎం.డి.ప్రసాద్ ,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివారెడ్డి , బండి చలపతి, ప్రవీణ్ హాజరైన తిరుపతి లోని ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఏఎస్పి బదిలీ

విశాలాంధ్ర- చిత్తూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీల పరంపర కొనసాగుతుంది. ఇందులో భాగంగా చిత్తూరు ఏ ఎస్పీ శ్రీలక్ష్మిని కాకినాడ జిల్లా ఏఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వ్ లో ఉన్న సుబ్బరాజును చిత్తూరు జిల్లా ఏఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్,గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పుత్తలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134